


శ్రీమతి వెమ్మినేని
పుష్పలత శేషగిరిరావు

# మనసు — మానవత

వర్షాని చీకట్లోకి దీర్ఘంగా చూస్తూ కూర్చున్నాను. టైమ్ పన్నెండు దాటుతున్నట్లు నా రేడియండైల్ వాచ్ చూపిస్తోంది. పచ్చని చెట్లతో ఎంతో సుందరంగా వుండే మాతోట ఈ సమయంలో చాలా భయంకరంగా వుంది. దానికితోడు వాతావరణం తుఫాను వచ్చే సూచనలు చూపిస్తోంది. నల్లని మబ్బులు ఆకాశాన్ని కప్పేశాయి. కొద్దిసేపట్లో భారీవర్షం పెనుగాలీ రావచ్చు. చీకటికి దెలికత్తెల్లా మామిడిచెట్లు, తలలు ఊపుతూ రాక్షసనృత్యం చేస్తున్నాయి. చీకటి పురుగులు చెవుల్ని చిల్లులు చేస్తున్నాయి. దూరంగా ఎక్కడో కుక్కల కొట్లాట వినిపిస్తోంది.

మామూలుగా పిల్లి అరిచినా భయపడే నేను, యింతధైర్యంగా ఒంటరిగా తోట మధ్యలో కూర్చున్నానంటే, అది నా గుండెల్లో మండుతున్న మంట, చంద్రపట్ల రగులుతున్న పగ, కారణం. వాడికి బుద్ధి చెప్పాలని, మంచి మార్గంలో పెట్టాలనీ ఎన్నోరకాలుగానో ప్రయత్నించి, విఫలురాలి నయ్యాను.

ఉదయం జరిగిన సంఘటన, నా కళ్ల ముందు రీలులా, తిరిగింది.

'చంద్రం! నీకాళ్లు పట్టుకుంటాను. జీవితకాలం నీక్రింద నౌఖరుగా వుంటాను. నా చెల్లెలి జీవితాన్ని నట్టేట్లో ముంచకు. నువ్విలాటి మోసానికి దిగజారావని తెలిసి అది నంచం పట్టింది!'

అది రాజారావు కంఠం. అతను బతిమిలాడుతుంది దేవరినో తెలుస్తూనే ఉంది.

నాలో ఉత్సుకత రేగింది. కిటికి ప్రక్క నిలబడి వినసాగాను.

చంద్రం పకపక నవ్వుకున్నాడు.

'చంద్రం! ఆ అమాయకురాలు ఆత్మహత్యకైనా వెనదీయదు. నా చెల్లెలు లేకుండా, నే నొక్కక్షణం బ్రతకలేను.'

'పీకాబోయే! యిద్దరికీ సరిపడా విషంకొని పంపనా?'

ఈ మాట చెవిన పడగానే నాలోని క్రోధిక్తతని ఆపుకోలేక పోయాను. ఒక్క ఉదుటున గదిలోకి వచ్చి చంద్రాన్ని చంపా ఈ చంపా వాయించాను. అతని చేతిలో బ్రాందీతో నిండిన గ్లాసువుంది. దాన్నిలాగి విసిరికొట్టాను. ఊహించని సంఘటనకి, మొదట బిత్తరపోయి, అంతలోనే తేరుకు, చంద్రం నా చేతులు రెండూ గట్టిగా పట్టుకుని, రాజారావు వైపు తిరిగి—'గెటవుట్' అంటూ అరిచాడు.

నేనేదో అనబోయేలోపలే రాజారావు అక్కడనుండి నిష్క్రమించాడు. వెళుతూ వెళుతూ అతను చూసిన చూపు నా గుండెలో పోటును పొడిచినట్లుయింది.

'నీకేమైనా పిచ్చెక్కిందా మీనా?'— కోపంగా అడిగాడు చంద్రం.

'ఎక్కినా బాగుండేది. నువ్వుచేసే ఈ మనకార్యాలు తెలియకుండా, ఈ వేదన కలుగకుండా బ్రతికేదాన్ని!'

'రాజారావు అన్న మాటలన్నీ నిజమనుకుంటున్నావా? వాడి చెల్లెలూ, వాడూ కలిసి మన ఆస్తికోసం వేసిన ప్లానది. పైగా ఆ దుర్గకి ఎంతోమందితో సంబంధం వుంది. అలాంటిదాన్ని పెళ్లి చేసుకోమంటాడు ఈ వెధవ.'

అప్రయత్నంగా 'ఛా' అన్నాను.

'చూశావా మరి, వింటుంటేనే నీ కింత అసహ్యంగా ఉందా!— నా కళ్లారా ఎన్నో సంఘటనలు చూశాను...' యింకా ఏదో చెప్పబోతున్నాడు.

'షటప్' అరిచాను. 'ఛీ! ఛీ! నీలాంటి వాడికి తోడబుట్టినందుకు, ఈ క్షణానే చచ్చానన్నంత అసహ్యంగా ఉంది. ఓడదాన్ని ఆ మాయకురాలిని చేసి, మోసంచేసింది చాలక, ఆ భాండాలు వేస్తావా? — రాజారావు అతని చెల్లెలు ఎలాంటి వాళ్లో నాకు బాగా తెలుసునా! నిప్పుపట్టుకుంటే చేతులు కాలిపోయినట్లుగా ఆ అమ్మాయి జీవితాన్ని చెడగొడితే నీ శరీరం కుళ్లిపోతుంది. జాగ్రత్త.'

చంద్రానికి బాగా కోపం వచ్చింది. 'మీనా నువ్వు నా విషయంలో జోక్యం కలగచేసుకోకు. చిన్నపిల్లని వెళ్లు వెళ్లి చదువుకో'—అన్నాడు టేబిల్ మీద బాటిల్ అందుకుంటూ!

ఆతని నిర్లక్ష్యానికి మండిపోయింది నాకు.

'అతను అనుభవిస్తున్న క్షోభ నీకెలా అర్థమవుతుందిరా! నీకూ ఆ అనుభవం జరిగితే గానీ తెలుసుకోలేవు' అన్నాను.

'నోర్మూయ్! ఊరుకుంటుంటే పెచ్చు మీరిపోతున్నావ్—' చంద్రం నామీద మొదటి సారిగా విసుక్కున్నాడు.

'చంద్రం—! ఎందరో అమ్మాయిల జీవితాలతో ఆడుకున్నావు. వాళ్ల ఉసురు పాపంలా నిన్ను చుట్టుకుని వుంది. దుర్గలాంటి ఉత్తమురాలిని భార్యగా చేసుకుంటే, ఆమె పుణ్యమైనా నిన్ను కాపాడుతుంది. నా మాటలు ఎన్నోసార్లు తేలిగ్గా తీసేశావ్. ఈసారికి మాత్రం అలా చెయ్యకు—' నచ్చ చెప్పబోయాను.

'నువ్వు యిలానే నన్ను సతాయిస్తుంటే వెంటనే ఏదోఒక సంబంధం చూసి నీకు పెళ్లిచేసి, పీడ వదుల్చుకుంటాను జాగ్రత్త' అంటూ మరోమాటకి అవకాశం యివ్వకుండానే, మెట్లెక్కి తన గదికి వెళ్లిపోయాడు చంద్రం.

అయితే ఈసారి కూడా నామాటలను పెడచెవిని పెట్టాడు. నేను యింత చెప్పిందంతా చెవిటి వాడిముందు శంఖం ఊదినట్లయింది. అందుకే ఆ క్షణానే ఓ నిర్ణయానికి వచ్చాను. నౌఖర్ని కేకవేశాను. ఓ కాగితంమీద నాలుగు ముక్కలు వ్రాసి, రాజారావుకి యిచ్చి రమ్మన్నాను.

ధనమదంతో కళ్లకు పొరలుకట్టి మత్తు పానీయాల మైకాలో, మనసూ, మానవతా విడిచి, పరమ కర్కోటకంగా, పచ్చి రాక్షసుడిలా ప్రవర్తించే ఈ చంద్రానికి కోరలు తియ్యాలి. ఆడది అంటే తన విలాసానికి ఉపయోగపడేది మాత్రమే, అనుకుని, ఆమె జీవితంలో నిప్పులు పోసి, తన క్షణిక సుఖాలకి, నూరేళ్ల జీవితాన్ని విలువనా కూల్చి పగలబడినవ్వే పరమ కిరాతకుడి పొగరు అణచాలి. డబ్బుతో దేన్నయినా కొనవచ్చు—ఆఖరికి గౌరవాన్నియు డబ్బే సంపాదించి పెడుతుందని భ్రమపడుతూ బ్రతికే ఒక కాముకుడి కళ్లు పొడవాలి.

అన్నేమిటి, తమ్ముడేమిటి, అక్కేమిటి, చెల్లెలేమిటి—న్యాయం ముందు అందరం సమానమే! ఏ ధనాన్ని చూసుకుని విర్రవీగుతున్నాడో, అది గడ్డిపూచ విలువ చేయదని నిరూపించాలి.

నాలో ఉద్రేకం కట్టలు తెంచుకుని ప్రవహిస్తోంది. రక్తం సలసలా కాగిపోతుంది. క్రోధంవలన కణతలదగ్గర వచ్చని నరాలు ఉబ్బాయి. నా మనస్సు విశ్రాంతి లేకుండా ఆలోచిస్తోంది. కళ్లు మాత్రం ఎదురుచూస్తున్నాయి, ఎండుటాకు చప్పుడయినా చెవులు నిక్కబొడుచుకుంటున్నాయి. నాప్లాను సక్రమంగా నెరవేరుతుందో లేదో అని, అనుమానం ఒకమూల వేధిస్తోంది.

కొద్దిదూరంలో ఏదో జరజరా ప్రాకిన చప్పుడయింది. పామయి వుంటుంది—తేలిగ్గా ఊహించింది నా మనస్సు. భయమేసి కొన్ని ఆమడలదూరం పారిపోయినట్లయింది. పాముకాదు. పులి వచ్చి మీద పడినా, ఈ రోజు నాపని నెరవేరేవరకూ యిక్కణ్ణుండి కదల్ను.

ఎవరో నడుస్తున్నట్లు పసిగట్టాను. క్రమేణా అడుగుల చప్పుడు దగ్గరవుతుంది.

దగ్గరవుతున్న ఆ ఆకారాన్ని గుర్తించాను. అతన్ని ఎటువంటి సమయంలోనైనా యిట్టే కనిపెట్టగలను.

కృంగిపోవలసిన సమయంలో సయితం అంత టీవిగా ఎవరు నడవగలరు?—ఎంతటి హాలాహలాన్నయినా గుండెలమాటున గుప్పెటచి 'ఏమీ జరగనట్లు చిరునవ్వు ఎవరు చిందించగలరు?—మాటయిస్తే పిడుగులు పడ్డా అనుకున్న చోటుకి ఎవరైతే రాగలరు? ప్రపంచం తల్లక్రిందులైనా అతను వచ్చి తీరుతాడు. ఎన్నో సమయాలలో ఆతనితో సరదాగా కాలక్షేపం చేశాను. అతనికి యిష్టంలేకపోయినా పార్కులకీ, సినిమాలకీ, లాక్కు వెళ్లాను.

'మీనా'...........

మృదువుగా, గంభీరంగా ఎంతో హాయిగా ఉందతని పిలుపు, వెంటనే పలకాలని పించలేదు.

'మీనా—'

అబ్బ! ఎంత తీయగా పిలవగలడు. అతని కంఠంలో యింత మార్దవం ఎలా వచ్చిందో? – కాలేజీలో ఎంతోమంది వారాక కొరకు పడిగాపులు కాస్తుంటే, నేను మాత్రం కారుదిగతూనే, రాజారావు కొరకు చుట్టూ వెతికేదాన్ని, కాలేజీ ఆవరణలో ఏ చెట్టు ప్రక్కనో చదువుకుంటూ కంట పడేవాడతను. 'హలో రాజా!' అంటూ పలకరిస్తే, ఉలిక్కిపడి తలెత్తి చూసేవాడు వెంటనే అతని పెదాలు చిరునవ్వు చిందించేవి 'గుడ్ మార్నింగ్ మీనా' అంటూ తిరిగి పుస్తకంలో దూరిపోయేవాడు.

'పలకవేం మీనా?'—దగ్గరగావచ్చి కాస్త కంగారుగానే అడిగాడు.

'కూర్చోండి' అంటూ ప్రక్కకి జరిగాను.

చిన్న నిట్టూర్పు వదులుతూ 'నీకేమయినా పిచ్చి పట్టిందా మీనా?—ఈ అర్ధరాత్రపుడు నన్ను రమ్మని కబురు పెట్టిందెందుకు?—' అన్నాడు.

'క్షమించండి — కష్టం కలిగించాను.'

'అదిగాదు యిలాటి ప్రదేశంలో అందునా అర్ధరాత్రివేళ ఎవరైనా చూస్తే ఏమను కుంటారు?'—పసిగాడతను అతని మాటలు నాకు నవ్వు తెప్పించాయి.

'నేనన్నదానిలో తప్పుందా?'

'బోలెడంత'

ఆశ్చర్యంగా చూశాడు నావైపు, అవును మీబోటి ధనవంతులు తప్పులుచేసినా, ఒప్పులుగానే చెలామణీ అవుతాయి మరి. మాలాటివాళ్ళు మనుష్యులుగా కనిపించరు మీ కళ్లకి.'

అతను ఎవరిని ఉద్దేశించి అన్నదీ నాకు తెలుసు. యిందులో నాదోషం ఏమీ లేదు.

'జరిగిన అన్యాయంలో నా ప్రోద్బలం ఏమైనా ఉందనుకుంటున్నారా?'—అడిగాను.

అతను మాట్లాడలేదు.

'ఎంతసేపని నిలబడతారు కూర్చోండి.'

'ఫరవాలేదు'

'జరిగినదాన్ని గురించి విచారించటం తెలివితక్కువ — వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యాలి'—సంభాషణ దారిలోకి తేవడానికి ప్రయత్నించాను.

'మీనా! అన్యాయమో, అవమానమో, జరగకూడనిది జరిగిపోయింది. యిప్పుడు నేను ఆవేశపడినా, ఆరాటపడినా, ఫలితం ఏమీలేదు నాచెల్లెలు మనసా వాచా చంద్రాన్ని భర్తగా నమ్మింది, నాగుబాము నోటికి

సాధించినట్లు తన సర్వస్వాన్నీ ఒక్క కిరాతకుడికి బలిపెట్టుకుంది. నలుగురూ నవ్వుతున్నా, పదిమందీ ఛేలిగా మాట్లాడుతున్నా, దుర్గ సహిస్తోంది. చంద్రం ఏనాటికైనా మారి తనని భార్యగా అంగీకరిస్తాడని నమ్ముతోంది. అతన్నేమీ చేయొద్దని నాదగ్గర ప్రమాణం చేయించుకుంది'—చివరిమాట అంటూ బరువుగా ఊపిరి వదిలాడు రాజా!

'మీరు పిచ్చి భ్రమ పడుతున్నారు. చంద్రం ఎంత దుర్మార్గుడో మీకు తెలియదు. దుర్గలాంటి అమ్మాయిలెందరో అతని కామాగ్నికి ఆహుతై పోయారు. మాయింటా వంటా లేని ఈ సిగ్గుమాలిన పనులు, ఈరౌడీ స్నేహాలు, వీడికెలా ఒంటబట్టాయో అర్థం కావడంలేదు. అలాంటి వాడిని అన్నగా చెప్పుకోవడం సిగ్గుగా వున్నా, తప్పనిసరై చెప్తున్నాను. దుర్గని చచ్చే పరిస్థితులలోనూ వాడు వివాహం చేసుకోడు. మనస్సు మార్చుకోడు. వాడలా పాపాలు చేస్తూ, వాటి మధ్యనే చిక్కుకుని ఆహుతై పోతాడు'—అన్నాను.

అప్పటివరకూ నిలబడివున్న రాజారావు శక్తిలేనివాడిలా నా ప్రక్కనే కూలబడిపోయాడు. నామాటలతో అతనిలో ఉన్న కొద్ది ఆశ నశించి వుంటుంది. రెండు చేతులతో తలలో దూర్చి పిచ్చిగా జుట్టు లాక్కుంటూ ఏదో గొణుక్కోసాగాడు.

అతన్ని ఆ పరిస్థితిలో చూసి నా మనస్సు జారిపోయింది. వలపే ప్రాణంగా, అభిమానమే ధనంగా చూసుకుంటూ, వాటిని పుష్కలంగా పొంది, ఆ అండదండలతో జీవిస్తున్న భరీద్వైవ మనిషి అతను, తనకాముందూ చూసుకోకుండా చంద్రం వలలో పడిపోయిన దుర్గమీద నాకు కోపం ముంచుకొచ్చింది.

కోటిలో ఒకడుగా దొరికే ఈమనిషి కొరకు, నూటిలో ఒకదానిగా బ్రతికే నేను ఏమి చెయ్యలేనా?—ఎందుకు చెయ్యను—చేస్తాను. చేసి తీరుతాను. ఒక్క క్షణం. అతనితో గడిపితే చాలదూ, ఆక్షణాన్ని జీవితమంతా తలుచుకుంటూ బ్రతకగలను.

'రాజా!'

'ఏమిటి?' తలెత్తకుండానే అన్నాడు.

ఇంకా కొద్దిగా అతని దగ్గరకు జరిగాను. శరీరం కంపిస్తోంది, గుండె దడ

# మనసు-మానవత

దడ లాడసాగింది. ఏ ఆడపిల్లా చెయ్యకూడనిపని చేయబోతున్నాను. కోరి కోరి కష్టాలను తెచ్చుకోబోతున్నాను.

రెండు శరీరాలు దగ్గరగా మరీ దగ్గరగా వున్నాయి అతనిదేమీ గమనించేట్టు లేదు. కాళ్ళ మధ్య తల వాల్చుకుని ఏదో ఆలోచిస్తున్నాడు.

చివ్వో ఆశలలో, కలలుగంటూ ప్రోగాధికంగా పెంచుకున్న ఒక్కగానొక్క ముద్దుల

## కాఫీ మాత

పసితనము నుండి అవి పళ్ళు తోముకముందు
నీదు సేవజేతు విజయము వగాణ
నిన్ను సాధించినంత సిరుల మెదురవును
కాఫీమాత నీకు కలుగు శుభము.

నీదు మరగకాచి నిన్నందులో పోసి
పంచదారవేసి పాలుబోసి
సేవ జేసినంత సేదదీరెడి మాత
కాఫీమాత నీకు కలుగు శుభము.

కప్పు సాసరులు కనులకింపుగ నిన్ను
సుప్రభాత మందు చూచినంత
నిశిశశి శశి పోల నిర్మలవదనమున్
కాఫీమాత నీకు కలుగు శుభము.

ఇంటను ఎప్పుడు నిన్ను ఇవెచ్చగా యుంచి
నీదు సేవ లేక నిదురబోరు
అమ్మనైతివపుడె అమ్మమ్మలకు నీవు
కాఫీమాత నీకు కలుగు శుభము.

వంటపొయ్యి మీద వంటబోసెడితల్లి
'శ్రీగనేశ' యనుచు చే నిన్ను
తప్పునేమిలేక తప్పరించిన మీద
పప్పు వెసరు లెట్టి, పప్పు బోయు

గంజి త్రాగుచుండ కాపువారింటిలో
కోటిపదగలేతు కోమటింట
కనుల వెలుగు నీవె సకలియుగమందున
కరుణామూర్తి నమ్మ కాఫీమాత!

అమ్మలక్కలారా! ఆత్మబంధువులారా!
అన్నదమ్ములారా! అప్పలార
కాఫీమాత సేవ కలియుగమందున
చేయకుంటిరేని చిచ్చె ఒట్టు!

—మంగళపల్లి వాసంతి.

చెల్లెలి బ్రతుకు, మొగ్గలోనే తుంచివేయబడితే ఏ అన్నమాత్రం సహించగలడు? అత్తవారింట్లో అరమరికలు లేకుండా కాపురం చేసుకోవలసిన చెల్లెలు, పెళ్ళికాకుండానే తల్లి కాబోతుందని తెలిస్తే, ఏ అన్న తట్టుకు నిలబడగలడు?—ఆ అవమానాన్ని ఎలా భరించగలడు?—

ఇదే స్థితి చంద్రానికి కలిగించాలి. నలుగురూ మర్యాద బజారుపడి, పదిమందీ 'ఛీ' అంటుంటే, ఎంతడబ్బు వెదజల్లినా, ఎందరినోళ్ళు మూయిస్తాడో చూడాలి. మొహం బయట పెట్టుకోకుండా చేయాలి. ఆవేదనతో క్రాగి కృశించిపోవాలి. చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం అనుభవించాలి.

వణుకుతున్న నాచేతిని, రాజారావు భుజం మీద వుంచాను. నాస్పర్శకి తలెత్తి చూశాడతను. నాలో కలిగిన మార్పు, నా ఆలోచనలూ అతనికి అర్థంకాలేదు.

'రాజా! చంద్రంపైన ప్రతీకారం తీర్చుకోవా?' అన్నాను. అర్థం కానట్లు నా ముఖంకేసి అయోమయంగా చూశాడు.

నా కంఠంలో సన్నని జీర వస్తోంది.

'నీ వనుభవిస్తున్న క్షోభ తిరిగి అనుభవించాలి నీ చెల్లెలికి జరిగినదే, తిరిగి చంద్రం చెల్లెలికి జరగాలి'— అంత సిగ్గు లేనంతంగా ఎలా మాట్లాడగలిగానో, నాకే తెలియదు. ఆ చీకటి అడ్డు లేకపోతే ఈ మాట నానోట వచ్చేదికాదు.

అతనికి వెంటనే అర్థంకాలేదు. కొద్దిసేపు మౌనంగా ఉండిపోయాము. ఆ తరువాత అతనిలో ఏదో మార్పు వచ్చింది. అంత చీకట్లోగూడా అతని కళ్ళు మెరుస్తూ నన్ను తీక్ష్ణంగా పరిశీలించడం గమనించాను.

'ఇది ఆవేశంలోనూ, క్షణికోద్రేకంలోనూ అన్నమాట కాదు మిస్టర్ రాజా! మీ చెల్లెలి జీవితం బాగుచెయ్యడంకోసం, నా అన్నబుద్ధి మార్చడానికిగానూ, నేను ఈ నిర్ణయానికి వచ్చాను. ఆలస్యమయే కొద్దీ నేనూ, నా మనసూ ఎలా మారతామో డోంట్ వేస్ట్ దిస్ ఆపర్చునిటీ—' ఏదో పిచ్చిగా వాగాను. నేనున్నస్థితి మర్చిపోయి, నామాటలకు నాకే అర్థం స్ఫురించడం లేదు.

అతను ఆవేశంగా లేచి నిలబడ్డాడు.

నా రెండు భుజాలు గుచ్చి పట్టుకుని పైకి

లేపాడు. నేనేదో అయిపోతున్నాను నాకళ్ళు మూతలు పడ్డాయి.

'చంద్రం నా మంచిమాటలు నువ్వు చెవికెక్కించుకో లేదు. నీ కోసం నేను ఆహుత్తై పోతున్నాను—మరి నేను నీ చెల్లెల్ని గదూ' — మనస్సులోనే పిచ్చిగా నవ్వుకున్నాను.

రాజారావు తీవ్రంగా నా మొఖంలోకి చూస్తున్నట్లున్నాడు ఆలస్యం జరుగుతున్న కొద్దీ నాలోని పట్టుదల జారిపోయి పిరికితనం చోటు చేసుకుంటుందని.

'రాజా! సందేహించకు—కమాన్' అన్నాను.

నా చెంప ఛెళ్ళుమంది ఎగిరి అంత దూరాన పడిపోయాను అంతవరకూ బిగపట్టుకున్నట్లు వున్న వాతావరణంలో కదలిక బయలుదేరింది. వర్షం గాలి ఒక్కసారిగా మొదలయ్యాయి జరిగిందేమిటో అర్థం చేసుకునే లోపునే రాజారావు మాటలు, నా చెవుల్ని ఈదురుగాలిలా దూసుకుపోయాయి.

'ఛీ! నువ్వొక ఆడపిల్లవా?—కాదు. ఆ అన్నకి సరిగా చెల్లెలనిపించావు యింత నీచమయిన ఆడదానివని కలలోనయినా తలచలేదు. మీరు మనుషులుగాదు—పిశాచాలు ఆడదానికి అతి విలువైనదేదో, దాన్ని అతితేలిగ్గా పోగొట్టుకోవడానికి సిద్ధపడ్డావ్ పైగా మామీద జాలిచూపిస్తూ, నటన నిజంగా నీకంత జాలివుంటే, ఆదుకోటానికి యిక మార్గమే లేకపోయిందా?—మూర్ఖుడు మూర్ఖంగా ప్రవర్తిస్తే ఆదారికే నువ్వు నడిచి, యింకా అతనికి చెప్పే బుద్దేమిటి?—మీ అన్నలాంటి మగవాళ్ళే ప్రపంచంనిండా ఉంటారని భ్రమపడకు—' అంటూ ఆగిపోయాడతను రెండడుగులు నావైపునడిచి—

'మీనా! నిజం చెబుతున్నాను. మొదటి నుండీ, నిన్ను నా ఆరాధ్య దేవతగా గుండెల్లో నిలుపుకున్నాను. నాకు అందని చందమామ వని తెలుసుగనక నువ్వెంత చనువిచ్చినా, నేను మాత్రం దూరదూరంగానే ఉండిపోయాను. కాని—కాని—ఈనాటి సంఘటనతో నువ్వంటే నాకు అసహ్యంగా ఉంది నీ మొఖం చూడాలంటే సిగ్గుగావుంది జీవితంలో యింకెప్పుడూ నా కళ్ళబడాలని ప్రయత్నించకు—' అంటూ వచ్చి చీకట్లో ఒంటరిగా వదిలేసి, పెద్ద పెద్ద అంగలతో వెళ్ళిపోయాడతను,

నేనలాగే చాలాసేపు వర్షంలో తడుస్తూ ఉండిపోయాను.

'యితనెలాటి మనిషి?'— ఈ ప్రశ్న నా మెదడుని పురుగులా తొలుస్తుంది.

అంతకంతకూ పర్వతంలా పెరిగిపోతున్న అతని వ్యక్తిత్వం, నన్ను అల్ప ప్రాణిగా, అనామకురాలిగా దూరదూరంగా నెట్టి వేసింది.

అతను నన్నారాధించాడట — యిప్పుడు అసహ్యించు కుంటున్నాడట.

నాకెందుకో పెద్దగా నవ్వాలనిపించింది.

'మానవుడు దేవుడూ అంతే! వంచనని మన్నిస్తాడు. మంచిని వంచనగా తలుస్తాడు. యిది మానవ జీవితంలోని అంతర్నాటకం'

నేనొక నిర్ణయానికొచ్చాను.


చంద్రాన్ని ఒకే ఒకమాట అడగాలి. సర్వైవ నిన్నాధారంవస్తే సరేసరి! లేక పోతే......

చకచక నడుచుకుంటూ యింటివైపు బయలుదేరాను మా పెద్దమేడ అనాధలా, ఒంటరిగా, నిశ్శబ్దంగా, విదురపోతూ కనిపించింది. పుగూర్ఖా కునికిపాట్లు పడుతున్నాడు. వాల్లో పౌఖర్లంతా తెలివి కరువుకుని గదుల్లో వున్నారు. పెట్కా కెదురుగా తగిలించబడిన నా తల్లిదండ్రుల పెద్దఫోటో దీనంగా నాకేసి చూస్తున్నట్లుంది.

ఒక్కక్షణం అక్కడ నిలబడి స్వర్గంలో వున్నవాళ్ళని క్షమించమని కోరాను.

చంద్రం గది తలుపులు దగ్గరగా వేసి వున్నాయి. పలచని బెడ్‌లైట్ కాంతి తలుపుల సందులద్వారా కనబడుతోంది. మెల్లగా తలుపులు నెట్టుకుని లోన ప్రవేశించాను. ఖాళీబెడ్ నన్ను వెక్కిరించింది. బహుశా నిద్ర పట్టక ఎక్కడికయినా వెళ్ళుంటాడు. యిప్పుడో యింకాసేపటికో వచ్చేస్తాడు సోఫాలో కూర్చుంటూ చుట్టూ పరిశీలించాను. వాడి గదిలోకి ఎప్పుడోగాని, నేను రాను. లిప్పుడేం ఘోరం చూడవలసి వస్తుందో అనేభయమే, నన్నా ప్రాంతాలు చేరనివ్వదు.

చంద్రానికి విచిత్రమయిన గుణముంది. వాడికి ప్రపంచంలోని ప్రతి ఆడపిల్లా, తన



**దేవి పిల్స్** REGD

వాడండి ముఖ్యంగా అలస్యమైన, శ్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయిన బహిష్టకు

బహిష్టలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

MFRS SEENU & CO., MADRAS-81

**తెల్ల వెంట్రుకలుండవు**

నెరగడం మాకు ఇష్టంలేదు. కానీ మా "క్లేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లనిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Prem Trading Co. (V.N.)
P.O. Katri Sarai (Gaya)

**దేహపుష్టికి ఆరోగ్యానికి**

పండిత-డి గోపాలాచార్యులవారి

**జీవామృతం**

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

**ఆయుర్వేదాశ్రమం**
(ప్రైవేట్)లిమిటెడ్

మద్రాసు—17

ప్రతీ గొప్పవాడి వెనకా ఆడది వుంది? మగవాడి భవిష్యత్తుకు స్త్రీ అవసరం! దాంపత్యంలో విసిగి వేసారిన దంపతుల మూగ బాధ — స్త్రీలకు హెచ్చరిక

అంబడిపూడి కొత్త నవల

**మరో భార్య కావాలి**

వెల రూపాయి యాభై పైసలు.

విడుదలైంది! **కిలాడీ అత్తయ్య**

వెల : రూపాయి యాభై పైసలు.

—మీ ఊళ్ళో ఏజెంటును అడగండి—

శాంతి ప్రచురణలు, విజయనగరం—3.


## మనసు-మానవత...

కొంకే పుట్టించబడ్డట్లూ, చిన్న చిన్న పిల్లలు సహితం వాడికంటికి అరిందల్లానే కనబడేవారు. ఒక్క నేనుమాత్రం పద్దెనిమిదేళ్ళు వచ్చినా వాడి కంటికి పసిపిల్లనే! నామీద విపరీతమైన ప్రేమవాడికి. అయితేనేం, ఆ గుణాన్ని, ఏ ప్రేమా మార్చలేకపోయింది.

అద్దాల బీరువాలో అందంగా పేర్చబడిన మత్తుపానీయాలు, నా కళ్ళల్లో ఎరుపుని పెంచాయి. గది గోడలకి తగిలించివున్న అయిల్ పెయింటింగ్స్ చూస్తూవుంటే రోతనిపించింది. వాడికి వున్న వికారాలన్నీ బొమ్మల రూపంలో నగ్నంగా నాట్యం చేస్తున్నాయ్!

ఇన్నాళ్ళుగా వాడి ఆగడాలు వింటూ, చూస్తూ, మూగగా వుండిపోయాను. ఈవేళ నాలోని సమస్త శక్తులూ విజృంభించాయి. అన్నగా చంద్రానికిచ్చిన విలువా, ప్రేమ అన్నీ నశించాయి. వాడిని గు చెయ్యడమో, బ్రతక్కుండా చెయ్యడమో, ఈ రోజుతో తేలిపోవాలి.

చాలా సేపయినా చంద్రం రాలేదు. టైమ్ చూశాను. నాలుగైంది. మానసికంగ బాగా అలసి వున్నానేమో సోఫాలో వెనక్కివాలి, మండుతున్న కళ్ళని మూసుకున్నాను.

* * *

కిటికీగుండా ప్రసరిస్తున్న తీక్షణమైన సూర్యకిరణాలు మీదబడి చురుక్కుమనిపించి కళ్ళు విప్పాను. టైమ్ చూస్తే పదయింది. అంటే రాత్రినుంచీ చంద్రం ఇంటికి రాలేదన్నమాట. క్రిందినుండీ ఏదో కలకలం వినబడుతోంది. బంధువులు ఎవరైనా వచ్చారేమో?

రాత్రి జరిగిందంతా ఒక్కసారి గుర్తు చేసుకున్నాను. రాజారావు గుచ్చి పట్టుకున్న నా రెండు భుజాలూ ఏదో పవిత్రత పొందినట్లనిపించింది. కాస్త గట్టిగా పట్టుకున్నాడేమో, కుడిభుజం కొద్దిగా నొప్పి పెడుతుంది. ఎడంచేత్తో భుజం తడుముకుంటూ లేచి నిలబడ్డాను.

ఎదురుగా గుమ్మంలో చంద్రం ప్రత్యక్షమయ్యాడు. ఏదో అందామని నోరు తెరవబోయానుగాని, ఆశ్చర్యంతో నోరు అప్రయత్నంగానే తెరుచుకుంది.

చంద్రం ఒక్కడేగాదు – అతని ప్రక్కన దుర్గ నిలబడివుంది: ఇద్దరి మెడలలో పూలదండలున్నాయి. చంద్రం మొహంలో, నే నెన్నడూ చూడని తృప్తి, చిరునవ్వు రూపంలో వెలుగుతోంది. దుర్గ బిడియం వల్ల కళ్ళు వాల్చుకుని, నేలచూపులు చూస్తోంది.

కళ్ళు నులుముకుని మళ్ళీ చూశాను. భ్రమకాదు నిజం నా ఎదురుగా, వాళ్ళిద్దరూ పార్వతీ పరమేశ్వరుల్లా వెలిగిపోతున్నారు.

దుర్గ నాకాళ్ళకి నమస్కారం చేయబోతుంటే తేరుకుని చప్పున ఆమెని హృదయానికి హత్తుకున్నాను.

'వదినా! మీరు నాకు నమస్కరించ కూడదు' అన్నాను.

'ఈ వదిన పదానికి అర్హత కలిగించింది మీరే! మీరు లేకపోతే నేనీ ఇంటినీడని కూడా చేరలేను' అంది దుర్గ. ఆమె కళ్ళ వెంట నీళ్ళు కారుతున్నాయి.

చంద్రం,—కాదు-కాదు— నా అన్నయ్య కళ్ళనుండిగూడా జీవితంలో మొదటిసారిగా రెండు కన్నీటి బిందువులు రాలాయి. ఆ రెండు బిందువులు అతని పాపాలన్నిటినీ తమవెంట లాక్కుపోయిఉంటాయి. నాదగ్గరగా వచ్చి అంటున్నాడు — 'మీనా! నీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేను. నన్నొక మనిషిని చేశావు నా మనస్సుకి మానవత్వాన్ని ప్రసాదించావు. రాత్రి ఆటలో జరిగిన సంఘటన, నన్ను పూర్తిగా మార్చివేసింది.'

నాకళ్ళు తృప్తిగా మూసుకున్నాను.

'మీనా! నువ్వంటే నాకెంతో ఇష్టం కానీ ఈ సంఘటనతో నిన్నసహ్యించుకుంటున్నాను' — ఎక్కడో దూరంగా, అస్పష్టంగా మనస్సు నాక్రమించుకొంటున్నాయి, రాజారావు మాటలు—ఒకవైపు చేదు, మరోవైపు తీపి.

అప్రయత్నంగా టేబిల్ సొరుగులాగి పిస్టల్ తీశాను. లిప్తకాలంలో నా జీవితం ముగిసిపోయేదేగానీ, బిత్తరపోయిన చంద్రాన్ని ఒక్క నెట్టు నెట్టుకుని నా దగ్గర కొచ్చిన వ్యక్తి, నాచేతిని విసురుగా నెట్టేశాడు. పిస్టల్ ఎగిరెళ్ళి అంతదూరాన పడిపోయింది.

'మీనా!—మీనా!' అంటూ కంగారుగా నన్ను లోకానికి తేవడానికి ప్రయత్నిస్తున్న ఆ వ్యక్తి మరెవరోకాదు—నా రాజా!